

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పేజీలు : 08


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం


మహిళా సాధికారతకు చిరునామా..

# కూటమి ప్రభుత్వ పాలన

- నాబార్డ్ సహకారంతో అరటి బోదెల నారతో గృహోపకరణాల శిక్షణా కేంద్రం ప్రారంభం
- ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా అరటి నార ఉత్పత్తులు వినియోగించండి
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బ్యాంక్ లింకేజ్ ద్వారా 361 స్వయం సహాయక సంఘాకు 25 కోట్ల 28 లక్షల 40 వేల రుణాలు
- స్త్రీనిధి పథకం మరో 428 గ్రూపులకు 11 కోట్ల 45 లక్షలు రుణాలు అందజేత
- అంగన్ వాడి కార్యకర్తలకు 5+ స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- అధికారంలోనికి వచ్చిన 18 నెలల్లో అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 6. 5 కోట్ల ఆర్థిక సహాయం అందించాం
- ఇందుకూరుపేటలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :**

మహిళా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు న పరిపాలన సాగిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు రుణాలు, అంగన్ వాడీ కార్యకర్తలకు 5+ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఐసిడిఎస్ అధికారులతో కలిసి అంగన్‌వాడి కార్యకర్తలు, స్వయం సహాయక సభ్యులచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన అరటి బోదెల నారతో గృహోపకరణాల శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. అరటి బోదెల నారతో చేసిన వేమిరెడ్డి దంపతుల చిత్ర పాఠాలను డిఆర్డిఏ అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా అరటి బోదెల నారతో తయారయ్యే సంచులు, బుట్టలు, మ్యాట్లు, హోమ్ డెకర్ ప్రొడక్ట్స్‌కు దేశంలోనే కాదు విదేశాల్లో కూడా మంచి డిమాండ్ ఉందన్నారు. మహిళల ఉపాధి కల్పనకై అరటి నారతో తయారు చేసే బుట్టలు, బ్యాగుల తయారీ శిక్షణ -మిగతా 2లో

హైకోర్టు జస్టిస్ సురేష్ రెడ్డికి

# ఘన స్వాగతం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, నెల్లూరు జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ కె.సురేష్ రెడ్డి శనివారం అధికారిక కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాకు విచ్చేశారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన న్యాయమూర్తుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్యఅతిథిగా పాల్గొనటానికి హైకోర్టు జస్టిస్ వచ్చారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జికి మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. శిక్షణ తరగతులు ప్రారంభించడానికి తొలుత హైకోర్టు జడ్జి కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి శ్రీనివాస్, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పి డాక్టర్ అజితా వేజెండ్ల, కమిషనర్ వైఓ నందన్, లోక్ అదాలత్ న్యాయమూర్తి వాణి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులిమి అయ్యప్పరెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, ఉపాధ్యక్షులు జల్లి పద్మాకర్, వివిధ కోర్టుల న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించే విధంగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత పచ్చ జెండా ఊపి ప్రారంభించినారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి గుప్తా పార్కు దాకా కొనసాగింది. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు, ఐదు సంవత్సరాలలోపు బిడ్డలు ప్రతి ఒక్కరికి ఈ పోలియో చుక్కలు వేయించాలంటూ పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ.. డిసెంబర్ 21వ తారీకు ఆదివారం జరగనున్న



పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో గుర్తించిన 2,94,604 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ మొదటి రోజే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2396 పల్స్ పోలియో బూత్‌లలో కానీ, బస్టాండు రైల్వేస్టేషన్లు, రద్దీప్రదేశాలలో ఏర్పాటు చేసిన 85 ట్రాన్సిట్ బూత్‌లలో గాని, 403 హైరిస్క్ ప్రాంతాల కోసం ఏర్పాటు చేసిన 82 మొబైల్ బూతులలో కానీ, వంద శాతం తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏ కారణం చేత అయినా మొదటి రోజు బూత్‌లలో పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి రెండవ రోజు, మూడవ రోజు సోమవారం 22వ తేదీ, మంగళవారం -మిగతా 2లో

చీపురు పట్టిన

# ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలి
- స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత
- పరిశుభ్రత ముందుగా మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి
- స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని సిఎం చంద్రబాబు, ప్రధాని మోడి ఆశయ సాధనకు కృషి చేయాలి
- జొన్నవాడలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



02 పేజీలో

# సీఐటీయు 18వ మహాసభలను జయప్రదం చేయండి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అఖిలభారత మహాసభల వాల్పోస్టర్లు కామ్రేడ్ మన్సూర్ భవన్‌లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సీఐటీయు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4వరకు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలో మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయి. ఈ మహాసభకు 2వేల మంది ప్రతినిధులు హాజరు కావడం జరుగుతుంది. ఈ మహాసభల నిర్వహణకు కార్మికులు కర్షకులు శ్రేయోభిలాషులు సహకారం అందించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసింది. సమ్మె చేసే హక్కుపని గంటల హక్కు, బేర సారాలు ఆడే హక్కుయూనియన్ పెట్టుకునే హక్కు, కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో జరుగుతున్న సీఐటీయు ఆల్ ఇండియా మహాసభలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయడం జరుగుతుంది. భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం




కూడా జరుగుతుంది. కావున జనవరి నాలుగో తేదీ విశాఖపట్నంలో జరిగే ప్రదర్శన బహిరంగ సభకు నెల్లూరు రూరల్ ప్రాంతంలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్, కార్యదర్శి కే.పెంచల నరసయ్య, ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్, కృష్ణమూర్తి గౌరీ ప్రసాద్,సిహెచ్ గురవయ్య పాల్గొన్నారు.

# స్కిల్ ట్రైనింగ్ ప్రతి ఒక్కరికి అవసరం : డాక్టర్ కరుణాకర్




**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** పరిసరాలలో వ్యర్థాలు ఏక్కువగా పేర్కొని రోజు రోజుకి వాతావరణం కలుషితమై అపరిశుభ్రమైన పరిస్తితులవలన ప్రజారోగ్యము దెబ్బతిని జీవన విదానాలు అస్తవ్యస్తంగా అవుతున్న సందర్భంలో, దీనిని సరిచెసుటకై ప్రతి ఒక్కరు స్కిల్ డెవలెప్ ట్రైనింగ్ ఇవ్వవలిసిన అవసరం ఉందిని డాక్టర్ కరుణాకర్ తెలిపారు. అందుకోసం ప్రభుత్వం చేస్తున్న కృషి, అవలంభిస్తున్న విదానాలు అభినందనీయమని, శనివారం స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్తానిక హైస్కూల్, కళాశాలలో స్కిల్ డెవలెప్ మెంట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్దులకు వారి శక్తి సామర్ద్యాలను వెలికితీస్తే ముఖ్యంగా వ్యర్దాలను అందరికి ఉపయుక్తంగా మార్చడంలో సఫలీకృతమైతే ఈ సమాజం అన్నివిదాల అభివృద్దిలో అన్ని దేశాలకమంటె ముందుకెల్తామని అందుకు అందరు కృషి చెయ్యాలని ఆ ఆలోచన మీ మదిలో పుట్టాలని ఏందుకంటె నేటి విద్యార్ది రేపటి పౌరులు కనుక ప్రతి మనిషి ఈ స్కిల్ ట్రైనింగ్ ద్వార నేర్చుకోవాలని, నిపుణులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చైతన్యమైనవారు ఇంకో పదిమందిని చైతన్యపరిచాలని సూచించారు. అపుడు వాతవరణం ఆహ్లాదకరంగా ప్రశాంతంగా కాలుష్యరహితమై ఆనంద ఆరోగ్య జీవనానికి నాంది అవుతుంది అంతె కాకుండా చలికాలంలో వచ్చె రోగాలకు ప్రివెన్షన్ మెడిసిన్‌ని ఇవ్వడం జరిగింది. స్క్రబ్ టైఫస్ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది.

## విండ్రో కంపోస్ట్ విధానాన్ని పరిశీలన



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో హిందూ స్మశాన వాటిక పక్కన గల కంపోస్ట్ యార్డ్ నందు పురపాలక సంఘం వారు విండో కంపోస్ట్ విధానము ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నటువంటి విధానాన్ని తెలుసుకోవడానికి శనివారం గూడూరు పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులు మరియు పొదుపు మహిళలు వచ్చి ఈ విండ్రో విధానాన్ని పరిశీలించారు. విండ్రో కంపోస్ట్ విధానం ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసే విధానాన్ని సందర్శించారు. అలాగే ఎనిమిదో వార్డు నందు, మోడల్ వార్డ్ 39వ వార్డు నందు ఉన్న తులసి కోటను సందర్శించారు. ఈ కార్యక్రమాలకు కావలి పురపాలక సంఘం సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎండి బషీర్, వార్డు శానిటరీ సెక్రటరీ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఒకరోజు శిక్షణ

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో ఒక్కరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ విఆర్వోలు ఇతర మండల స్థాయి అధికారులతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయ వ్యవస్థ పనితీరు వంటి అంశాలపై అవగాహన పెంచడానికి పంచాయతీల నుండి సంపద సాధించటానికి మండల స్థాయి అధికారులు అందరూ కూడా భాగస్వామ్యంతో లక్ష్యాలు సాధించాలని మండల ఎంపీడీవో ఎంవి మోహన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ కూడా పాల్గొనడం జరిగిందని ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి తెలిపారు.



## విద్యార్థులకు పదో తరగతి మోడల్ పేపర్లు పంపిణీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురంలోని యూటిఫ్ మండలం శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ సైదాపురం, జడ్పీహెచ్ఎస్ ఊటుకూరు, జడ్పీహెచ్ఎస్ గిద్దలూరులోని పాఠశాలలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులుకి ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్లు పుస్తకాలు దాతల సహకారంతో 120 మంది ఇంగిష్ మీడియం విద్యార్థుల కోసం అందించడం జరిగింది. పై కార్యక్రమంలో ఎంఈఓ1 ఏ.బాలసుబ్రమణ్యం, ఎంఈఓ2 వి.సుప్రియ, సైదాపురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఊటుకూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీఎస్ శర్మ, గిద్దలూరు హై స్కూల్ ఎఫ్ఏసీ ప్రధానోపాధ్యాయులు మురళి పాల్గొన్నారు. యుటీఎఫ్ సైదాపురం మండలప్రధాన కార్యదర్శి సోమయ్య, అధ్యక్షుడు కృష్ణ కిషోర్, గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్‌లు పుల్లయ్య, చెంచయ్య, యుటీఎఫ్ నాయకులు డీవీడీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో శనివారం రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ -2025-26 కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పంచాయతీకి సొంత ఆదాయ వనరులను పెంపొందించుకోవడం ఏలా అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో బీ.శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రావు, ఎఓ పద్మజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో నగరా.. లేక ప్రజలు నివసిస్తున్న నివాసాలా ?



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి బ్రిడ్జి కింద సుమారు 250 షాపులైన మోటర్ మెకానిక్ ఆటో మెకానిక్, స్పేర్ పార్ట్స్, గ్యాస్ వెల్డర్స్, బొంకులు పెట్టుకొని తమ జీవనం కొన సాగిస్తున్నారు. అయితే ప్రజలు నివసించే నివాసాల మధ్యలో ఇవి ఉండి కనీసం నివాసాల నుంచి బయటకు వచ్చే ప్రజలకు ఇవి ఎంతో అసౌకర్యంగా ఉన్నట్లు అక్కడి నివాస ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టినప్పటికీ తమ గోడును ఎవరు పట్టించుకోవటం లేదని ఓపోయ్యారు. కావలి పట్టణంలో కనీసం వెహికల్స్ తిరిగే దానికి కూడా వైద్యశాలలకు అత్యవసర చికిత్స సమయాల్లో వెళ్లడానికి కూడా కనీసం దారిలేని పరిస్థితి ఉందని అక్కడ పరిస్థితిని మున్సిపల్ అధికారులు, ఉన్నత అధికారులు కానీ అక్కడ గమనించి అంబులెన్సుకు వాహనదారులు దారి కల్పించాలని, అలాగే నివాసాల మధ్య ఆటోనగర్‌ను తలపిస్తున్న ఈ ఆక్రమణ బొంకులు విషయమై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, నివసిస్తున్న ప్రజలు కోరుతున్నారు.

## స్నేహితుని జన్మదిన సందర్భంగా అన్నదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ జూపూడి వెంకటకృష్ణ జన్మదిన సందర్భంగా శనివారం వారి మిత్రబృందం స్థానిక ఏరియా వైద్యశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మా ప్రియ మిత్రుడు జూపూడి వెంకటకృష్ణ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పుట్టినరోజు వైద్యశాలకు వచ్చే పేదలకు ఈ కార్యక్రమం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి జన్మదినాలు నా మిత్రుడు ఎన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం సమీక్ష నిర్వహించారు. అన్ని డివిజన్లలోని పారుదల పంట కాలువల పునరుద్ధరీకరణ పనుల అంశంపై తీసుకోవాల్సిన చర్యలపై వారితో విశ్లేషించారు. ముఖ్యంగా వర్షాకాలం సమయంలో వరద నీరు కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేందుకు అనువుగా తీసుకోవలసిన చర్యలలో భాగంగా పంట కాలువల పునరుద్ధరీకరణ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి కమిషనర్ వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, డీసీపీ రఘునాథరావు, ఏసీపి వేణు, వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్, అడ్మిన్, రెవిన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాలను పెంపొందించేందుకు సమావేశాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను పెంపొందిం చేందుకు పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో-2 శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సముదాయ సమావేశాలను సందర్శించి తగు సూచనలు, సలహాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో రిసోర్సుపర్సన్ పణికుమార్, కాంప్లెక్స్ చైర్మన్ మాధవరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటురోడ్ల నిర్మాణం.. సైడుకాలువలు శూన్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దకాలం అరిచిగీపెట్టగా సిమెంటురోడ్లు నిర్మించారు. సైడుకాలువలు ఏర్పాటు చేయలేదు. ఆకాలనీకి మురుగునీరు ఎటూవెళ్లలేని పరిస్థితి. దాంతో అనారోగ్యకరవాతావరణంలో కాలంగడుపుతుంటారు. సిమెంటు రోడ్లు ఎలాగో వేసి ఐదేళ్లు దాటింది. సైడుకాలువలకు మరో దశాబ్దం వేచిచూడాల్సిందేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇది పాలకుల కక్ష, వివక్షా అని కాలనీవాసులు ప్రశ్నిస్తుంటారు. అయినా స్పందించే పరిస్థితి లేనేలేదు. ఈకాలనీ ఆత్మకూరు పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు మజరా గ్రామబస్టాండువద్దనే ఉన్న అరుంధతీయ కాలనీ. అందరూ ఎస్సీలే. ఎప్పుడు అడిగినా నిధులకొరత అంటుంటారు. ఎస్సీ, ఎస్టీ నిధులంటారు, ఉపాధిహామీ నిధులంటుంటారు. కానీ ఈకాలనీకి మాత్రం మోక్షం కలుగడంలేదు. స్వచ్ఛత, పరిశుభ్రత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతయేసేవ, స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్రా, మన ఊరు-మనిపరిశుభ్రత, స్వచ్ఛసంకల్ప అనే అనేకపేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తుండే ప్రభుత్వం అనేకదపాలు కాలనీవాసులు అరిగిచీపెడుతున్నా. పత్రికలు ఘోషిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈకాలనీవాసుల ఆవేదన అంతాఇంతా కాదు. అధికారులు తమ కాలనీపట్ల కక్షచూపుతున్నారా, వివక్ష పాటిస్తున్నారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈకాలనీలో రోడ్లు అధ్వాన్నంగా, సైడు కాలువలు లేకుండా వారు దుర్గంధమధ్య, అసౌకర్యం మధ్య జీవనం సాగిస్తుండేవారు. దశాబ్దంపాటు అరిచిఅరిచి అలసిపోయే తరుణంలో ఏడేళ్ళక్రితం కాలనీలో సిమెంటు రోడ్లు నిర్మించారు. కానీ సైడు కాలువలుమాత్రం ఏర్పాటు చేయలేదు. దాదాపు 40కుటుంబాల ఎస్సీలు అక్కడ నివాసాలున్నారు. అప్పటికీ రోడ్ల అంచున కొంతమేరకు వారే కాలువలను త్రవ్వుకున్నారు. ఈకాలనీకి తూర్పు, దక్షిణం రెండువైపులా పంటపొలాలు ఉన్నాయి. అటు మురుగునీరు వెళ్ళే పరిస్థితి లేదు. పడమరవైపు ఎత్తుగా ఉన్నందున అటుగా నీరు వెళ్ళే పరిస్థితి లేదు. ఉత్తరం వైపు ఆత్మకూరు-సోమశిల మార్గం అంచున పెద్దకాలువ ఉంది. కాలనీలో సైడు కాలువలు నిర్మించి ఆనీటిని ఉత్తరంవైపు కాలువలోకి మళ్ళిస్తే వారికి దుర్గంధం బెడద తప్పుతుంది. కాలనీలో మురుగునీరు నిల్వ ఉంటూ తరచూ జ్వరాలు సోకడం, గతంలో ఒకే ఏడు ఐదారుమందికి డెంగ్యూసోకి నెల్లూరు,చెన్నైలకు వెళ్ళి చికిత్సలు చేయించుకున్నారు. రోడ్డు అంచున మురుగునీరు ఎటూవెళ్ళే పరిస్థితి లేని విషయం గతంలో అనేకమంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు వారు విన్నవించినా ఏమాత్రం ఫలితంలేకపోయింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు, నాయకులు స్పందించి కాలనీలో పరిస్థితి పరిశీలించాలని, తగు చర్యలు తీసుకోవాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. కదలిక వస్తుందేమో చూడాల్సి ఉంది.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక చెత్త నుండి సంపద కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సంపద కేంద్రంలోని పరిసరాలను పరిశుభ్రంగా తయారు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల మూడవ శనివారం ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ స్వచ్ఛత శుభ్రత పై ప్రజలను చైతన్యవంతం చేయటం జరుగుతుందన్నారు. పర్యావరణంలో అనేక అవకాశాలు కాలుష్య నివారణ జరగడం ఇండ్ల నుండి వచ్చే చెత్తను తరలించడం కార్మికులకు ఉపాధి రీసైక్లింగ్ ద్వారా ఉపాధి జరుగుతుందన్నారు. స్వయం సహాయక బృందాలు వర్మీ కంపోస్ట్ తయారీ వ్యర్థాలను ఉత్పాదక వస్తువులుగా వినియోగించి తద్వారా అవసర వస్తువులను తయారు చేసే విధంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో మేజర్ పంచాయతీ కార్యదర్శి కే.రామారావు మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. పరిశుభ్రత నిత్యజీవితంలో భాగం కావాలన్నారు మన ఇంటి నుంచే ముందుగా పరిశుభ్రత ప్రారంభం కావాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు అధికారులతో సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛందస్వచ్ఛ దివస్ను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ సీఎం చంద్రబాబు నాయుడు తలపెట్టిన స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు కలిసి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి స్వచ్ఛ వింజమూరుగా తీర్చిదిద్దుతామన్నారు అనంతరం వర్మీ కంపోస్ట్ ఎరువును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.సుజనా, ఎన్.రాయుడు భువన వెంకటేశ్వర్లు ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్ పో ప్రదర్శన ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక మినీ బైపాస్ రోడ్డు పివిఆర్ కళ్యాణమండపంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్ పో ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పలు స్టాల్స్ ను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసి ఉన్న వస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు మహిళల కోసం వేలాది రకాల వస్త్రాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈనెల 25 వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్ పో ను సందర్శించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రదర్శనలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రముఖ చేనేత తయారీదారులు పాల్గొని వారి ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వెస్ట్ బెంగాల్ బోటిక్ బెనారస్, పోచంపల్లి, కాంచీపురం, ఉప్పాడ, వెంకటగిరి చెందేరి, మైసూర్ సిల్క్, తదితర పేరెన్నిక కలిగిన వీరలు, డ్రెస్ మెటీరియల్స్, జైపూర్, రాజస్తాన్ ఎవం షీట్స్ లతోపాటు హస్తకళ వైపుణ్యంతో కూడిన గ్రామ్ గోల్డ్ అభరణాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకొని ఈ ఎగ్జిబిషన్లో పలు డిస్కౌంట్లు ఇస్తున్నామన్నారు.జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## 17 మంది జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో 17 మందికి జూనియర్ సహాయకులు నుంచి సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ శనివారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన ఉద్యోగస్తులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎల్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జె.మోహన్ రావు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన సాంకేతికతో స్వమిత్వ సర్వే



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వమిత్వ సర్వే పై వింజమూరులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్వేర్లు, వీర్వోఓలు, డిజిటల్ అసిస్టెంట్‌లకు, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గురించి ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సాంకేతికతో కూడిన మెరుగైన సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో శాశ్వత ఆస్తి హక్కులపై మ్యాపింగ్ చేయడం, గ్రామ కంఠ భూములపై ఉండే వ్యక్తులకు హక్కులను కల్పించేందుకు రిజిస్ట్రేషన్ చేయుటకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రామారావు, సర్పంచ్ సృజన, అధికారులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు కావలి నియోజకవర్గంలో ఇంటింటికి ఎమ్మెల్యే అని కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం స్థానిక 18వ వార్డులో సమస్య మీది పరిష్కారం నాది కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులో నాయకులు ప్రజలు మహిళ యువత ఘనంగా స్వాగతం పలికారు. అధికారులు వార్డు నాయకులు కలిసి ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలు వారి అవసరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నిర్వహణ, కాలువలు రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు ప్రతి అంశం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమస్యలను అవకాశమున్నంత వరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. ప్రజల ఇంటికే ప్రభుత్వ ప్రభుత్వం ప్రజల సమస్యలే ప్రాధాన్యం అని ఎమ్మెల్యే తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిమ్స్ హాస్పిటల్ నందు ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ నందు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతినిత్యం పని ఒత్తిడిలో ఉండే సూపర్ స్పెషలిస్ట్, స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది. టెక్నీషియన్స్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, హౌస్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటగా ముఖ్య అతిధులు ప్రీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రీస్తు జననం గురించి ఉపన్యసించి శాంటాక్లాస్, సిబ్బంది చే కేక్ కట్ చేసిన తర్వాత అందరూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. డాక్టర్లు, సిబ్బందిచే పలు రకాల స్కిట్స్, గేమ్స్ ఆడించి అందరిని ఆనంద పరిచారు. ఎప్పుడు. 24×7 వైద్య సేవలందిస్తూ అత్యవసర పరిస్థితులలో కూడా నిరంతరము సేవలందిస్తున్న సిబ్బందికి కొంచెం ఊరటగ అప్పుడప్పుడు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కొంచెం పని ఒత్తిడి తగ్గించుకోవచ్చునని అన్ని విభాగాల సిబ్బంది శాంతి సహనం అలవర్చుకొని తమ తమ విధులను నిర్వర్తిస్తూ పేషెంట్లకు అత్యుత్తమ సేవలను అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ రోహిణి ప్రియలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన



మొత్తం హాస్పిటల్ సిబ్బందికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం అందరికీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మి అభినందనలు తెలియజేస్తూ కిమ్స్ హాస్పిటల్ తరపున యావన్మంది సిబ్బందికి, వైద్యులకు వారి కుటుంబ సభ్యులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడుతున్న మంత్రి పొంగూరు

## జనసేన నాయకుడు గునుగుల కిషోర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువత ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న డిఎస్సీ, పోలీసు వంటి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. నాకు డిఎస్సీలో ఉద్యోగం వచ్చింది. డీఎస్సీ నియామకానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాలేదు అన్నా అని అడిగిన ఆడబిడ్డ కళ్ళల్లో అభిమానం, తనకు ఉద్యోగం వచ్చిందని సంతోషం, నమ్మకం.. ఇది మంచి ప్రభుత్వ మనీ జనసేన నాయకులు గోనుగుల కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటిముందు రోడ్లు, కాలవల విషయంలో ఏ ఒక్కరికి పక్షపాతం ఉండదు. అభివృద్ధి విషయంలో అధికారులకు ప్రజలు సహకరించాలని జనసేన నాయకులు గునుగుల కిషోర్ తెలిపారు. నెల్లూరు సిటీ 16 డివిజన్లో గుర్రాల మడుగు సంఘం వద్ద వేస్తున్న రోడ్ల విషయంలో స్థానికులు కొన్ని అభ్యంతరాలు విషయమై స్థానిక జనసేన నాయకులు నరహరి జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌కి తెలియపరచుగా.. వారి ప్రాంతాన్ని సందర్శించి స్థానికులను సమన్వయపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొంగూరు నారాయణ ఉగ్గ పట్టుకొని నెల్లూరు సిటీని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారు. రోడ్లు కాలువల డ్రైనేజీ విషయంలో పదిమందికి ఉపయోగపడే విధంగా అధికారుల నిర్ణయాలు ఉంటాయి. ప్రజలందరూ స్వచ్ఛందంగాఅదికారులకు సహకరించాలని కోరారు. ఏ ఒక్కరి ఇంటిముందో ఎత్తు పెంచాలని కానీ, కాలవలపై నిర్మాణాలను తొలగించేందుకు అక్షేపనలు కానీ సహించబోరని తెలిపారు. జరుగుతున్న పనులన్నింటిలో కాంట్రాక్టర్‌తోపాటు స్థానిక కూటమి నాయకులు అధికారులు అందరూ జవాబుదారిగానే వ్యవహరిస్తారని ఈ విషయంలో పొంగూరు నారాయణ స్పష్టమైన సూచనలు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఆ ప్రాంతంలో చదువుకుని కోసం ఎన్నో రోజులు ఎదురు చూసి ఉద్యోగం మహిళలు పొంది డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ నియామకం కానీ మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే వచ్చాయి. ఇది మంచి ప్రభుత్వం అని తెలిపారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నెల్లూరు సిటీకి, మున్సిపల్ శాఖ కు సంబంధించిన పొంగూరు నారాయణ అభివృద్ధి అంటే ఇది అని చూపిస్తున్నారని ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నరహరి, 16 డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బాల కార్మికులతో పనిచేయిస్తే చర్యలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రమంతటా చైల్డ్ లేబర్ స్క్వాడ్ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వింజమూరు పట్టణంలోని దుకాణాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని కావలి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల కార్మికుల చేత పనులు చేయించినట్లయితే చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. అందులో భాగంగానే వింజమూరు పట్టణంలోని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీ చేశామని ఎక్కడా కూడా 14 సంవత్సరాల కంటే తక్కువ వయసున్నవారు పనిచేయడం లేదని ఆయన తెలియజేశారు. అక్కడక్కడ అనుమానస్పదంగా పిల్లలు పనిచేస్తుంటే వారి వయసు ధ్రువీకరణ పత్రం తెప్పించుకొని పరిశీలిస్తామన్నారు బాల కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించడం నేరమని అందుకు తగిన చట్టాలు కూడా ఉన్నాయన్నారు. కనుక ఎవరైనా బాల కార్మికుల చేత చాకిరీ చేయించుకుంటే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది రామారావు నరహరి రాంబాబు ఐసిపిఎస్ అధికారిని సుమ చైతన్య వెల్ఫేర్ ఎన్జీవో శంకరయ్య తదితరులు ఉన్నారు.



# జగన్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో జరుగు వేడుకలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. 21వ తేదీ ఉదయం 10గంటలకు ఉదయగిరి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారన్నారు. కావున మండలం లోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు పార్టీ లో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో వివిధ హెూదాలో ఉన్న ప్రతీ ఒక్క వైసీపీ కార్యకర్తలు హాజరై కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎంపిక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎంపికైంది. ఈ సందర్భంగా డిపో అధ్యక్షుడుగా పెంచలయ్య, కార్యదర్శిగా బీవీ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్గా షేక్ఎం బాషలతోపాటు కొంతమంది సభ్యులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపి సన్మానించింది.

# క్యాన్సర్ రోగులకు వరం 'బ్రాకీథెరపీ'

● మెడికవర్ హాస్పిటల్స్ నిపుణురాలు డాక్టర్ హరిప్రియ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ చికిత్స రంగంలో చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులు ప్రాణాంతక వ్యాధులపై విజయం సాధించేలా చేస్తున్నాయని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ రేడియేషన్ ఆంకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ హరిప్రియ తెలిపారు. ఒకప్పుడు క్యాన్సర్ అంటే మరణ శాసనంగా భావించేవారని, కానీ నేడు అత్యాధునిక 'బ్రాకీథెరపీ' వంటి చికిత్సల ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతోందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ చికిత్సలో బ్రాకీథెరపీ అనివార్యమని డాక్టర్ హరిప్రియ వివరించారు. వీటితోపాటు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్లు, కొన్ని రకాల చర్మ క్యాన్సర్లు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో ఈ చికిత్స ద్వారా అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయని ఆమె తెలిపారు. ఇమేజ్ గైడెడ్ విధానం ద్వారా కణితి పరిమాణానికి తగినంత రేడియేషన్‌ను అత్యంత ఖచ్చితంగా అందిస్తున్నామని, అనుభవజ్ఞులైన మెడికల్ ఫిజిసిస్టులు, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో రోగి భద్రతకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ పట్ల భయం వీడి, సరైన సమయంలో చికిత్స పొందితే వ్యాధిని జయించడం ఖాయమని ఆమె భరోసా ఇచ్చారు.

# చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

● మండల విద్యాశాఖ ఉన్నతాధికారి మధుసూదన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులకు చదువు తోపాటు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత ఉండాల్సిన అవసరం ఉందని మండల విద్యాశాఖ ఉన్నతాధికారి మధుసూదన్ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. అదనపు ఎంఈఓ హేమ సుందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం గురించి ప్రిన్సిపల్ సుజాత మాట్లాడారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు. పరిశుభ్రత పాటిస్తేనే క్రమశిక్షణ వస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ ప్రాజెక్ట్ సౌజన్యంతో రైతులకు అవగాహన




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మ ప్రాజెక్ట్ సౌజన్యంతో తక్కువ నీటితో ఎక్కువ భూమి సాగు చేసే విధానంపై రైతాంగానికి వ్యవసాయ శాఖ శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మండల వ్యవసాయ శాఖ ఏవో జోత్స్న రాణి మండలంలోని పల్లెపాడు దీన్ని గ్రామంలో రైతులకు ఈ అవగాహన కల్పించారు. ఆమెతోపాటు సహాయకులు శ్రీనివాసులు ఉన్నారు. మూడు రకాల పంటలైన నూనె గింజలు, ఉద్యానవన, వాణిజ్య పంటలతోపాటు వరి సాగు పట్ల రైతులకు వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ తక్కువ ఉపయోగిస్తూ అధిక లాభాలు పొందే విధానంపై తెలియజేస్తూ ప్రభుత్వ పథకాలు కూడా సబ్సిడీ పైన ఉపయోగించుకుంటూ వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించే అంశాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలంటూ..

# కథం తొక్కిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించాలంటూ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులతో జేఏసీ ఆధ్వర్యంలో కథం తొక్కి బారీ ర్యాలీగా ఉద్యమ బాట పట్టాయి. ఈ సందర్భంగా గెలాక్సీ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ తిరుపతి జిల్లా చేయటం అభ్యంతరంగా ఉందని, నెల్లూరు జిల్లా కేంద్రం అందరికీ వీలుగా ఆమోదయోగ్యం ఉందని కూటమి ప్రభుత్వం అధికారులు సైదాపురంను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గెలాక్సీ ఇంగ్లీషు మీడియం, లక్ష్మి విద్యానికేతన్ పాఠశాల ఉపాద్యారాలులు మీడియా తో మాట్లాడుతూ సైదాపురం మండలంను నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలని ప్రజలను తిరుపతి జిల్లా కలుపుతామంటూ ఇబ్బంది పెట్టొద్దని మేము నెల్లూరు జిల్లా వాసులుగానే ఉంటామని ప్రభుత్వం నెల్లూరు జిల్లాలోనే సైదాపురం, రాపూరు, కలువాయి మూడు మండలాలను కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జేఏసీ కో కన్వీనర్ అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాహెబ్ భగవతి సర్దార్ షఫీ హారన్ మాట్లాడుతూ.. ఐదో రోజు కొనసాగుతున్న నిరసన దీక్ష దీక్షలకు మద్దతు తెలిపిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేతలకు టీచర్స్‌కి మీడియా



వాళ్లకి ప్రతి ఒక్కరికి జేఏసీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. రోజు రోజుకు ఉద్యమమం తీవ్ర రూపం దాల్చుతోందని ప్రభుత్వం నెల్లూరు జిల్లాలోనే సైదాపురం, రాపూరు, కలువాయి మూడు మండలాలను కొనసాగిస్తున్నామని విభజన చేయటం లేదని స్పష్టమైన హామీతో ఉత్తర్వును విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు నక్కిన బోయిన గంగాధర్, సాహెబ్ భగవతి షఫీహారన్, నాగరాజు, రాము, ఆంధ్రప్రదేశ్ పూలే టీచర్ ఫెడరేషన్ నాయకులు సిహెచ్ హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రత్నం, ఉపాధ్యాయ సంఘాలు ప్రజా సంఘాలు టీచర్స్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హైకోర్టు జస్టిస్ సురేష్ రెడ్డిని కలిసిన న్యాయ శాఖ



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే.సురేష్ రెడ్డిని జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నేతలు శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కలిసి వివిధ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు 2023 సంవత్సరంలో నియామకమైన న్యాయశాఖ ఉద్యోగులకు సంబంధించిన సర్టిఫికెట్ల సమస్యను, అలాగే హైకోర్టులో పెండింగులో ఉన్న న్యాయశాఖ ఉద్యోగుల డిగ్రీ రాటిఫికేషన్ సమస్యను హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి వినతిపత్రం ద్వారా తీసుకెళ్లారు. ఉద్యోగుల సమస్యలపై న్యాయం చేస్తామని హైకోర్టు జడ్జి తెలిపినట్లు జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల నేతలు తెలిపారు. హైకోర్టు జడ్జి వద్ద ఉన్న జిల్లా జడ్జి స్పందిస్తూ 141 మంది న్యాయశాఖ ఉద్యోగుల ప్రొహిబిషన్ను డిక్లేర్ చేసినట్లు, అలాగే కొత్త నియామకాలు జరుగులోపు వారందరికీ పదోన్నతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరమైన జిల్లా జడ్జి ఉత్తర్వులపై న్యాయశాఖ ఉద్యోగుల సంఘం వర్షం వ్యక్తం చేసింది. తరువాత జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైకోర్టు జడ్జికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పివి నారాయణరెడ్డి, కార్యదర్శి వెంకట సునీల్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు, పోలయ్య తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు తప్పనిసరి : డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం పలు గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ షేక్ హర్షద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ పల్స్ పోలియో కార్యక్రమం నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు, ఐదు సంవత్సరాలలోపు బిడ్డలు ప్రతి ఒక్కరికి ఈ పోలియో చుక్కలు వేయించాలంటూ పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం సౌత్ మోపూర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో 2729 మంది ఐదు



సంవత్సరాలలోపు పిల్లలందరికీ మొదటి రోజే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 40 పల్స్ పోలియో బూత్‌లలో అలాగే 1 మొబైల్ బూతులలో నూరు శాతం తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏ కారణం చేత అయినా మొదటి రోజు బూత్‌లలో పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి రెండవ రోజు మూడవ రోజు అనగా సోమవారం 22వ తేదీ, మంగళవారం 23వ తేదీ వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలియజేశారు. ప్రజలు తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాల్సినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆర్డిటి కాలనీలో గంజాయికి వ్యతిరేకంగా పోరాడి గంజాయి బ్యాచ్ చేతిలో హత్య కావించబడ్డ పెంచలయ్య కుటుంబానికి భరోసాగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించిన లక్ష రూపాయలు ఆర్థిక సహాయం శనివారం వారి కుటుంబానికి అందజేసినట్లు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా బాధిత పెంచలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని, వారి పిల్లల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తారని సంజయ్ తెలిపారు. సిపిఎం రూరల్ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు సమక్షంలో లక్ష రూపాయలు బాధిత కుటుంబానికి అందజేసినట్లు అయిన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి సుధీర్, 42 వార్డు ఇంచార్జ్ ఇర్ఫాన్, ధనుంజయ్, రవి కమ్యూనిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు

● డీఈ తీరు మార్చుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో జలదంకి పంచాయతీలో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేకనే కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని జలదంకి పంచాయతీ ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి ఆరోపించారు. కావలి బ్రిడ్జి సెంటర్‌లో ఒకాయన, ఇటీవల పదవులు పొందిన కొందరు చేసిన పనుల గురించీ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దగ్గర రాజకీయాలు నేర్చుకోవడం జరిగిందని, ఆయన ఎప్పుడూ అభివృద్ధి గురించి చెపుతారన్నారు. లేని పోనివి డిఈ మణికుమార్‌కి చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయంపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లానని, పరిస్థితి సానుకూలంగా లేకపోతే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. అవసరం అయితే జిల్లాకలెక్టర్ దృష్టి కి తీసుకెళ్తానని, జనవరిలో చేసిన పనుల దగ్గరే, జలదంకి గ్రామం నడి బొడ్డున పంచాయతీ ఆఫీసు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక సోదాలు

- 223 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నిలిపివేత
- జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్యవాణి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో శనివారం ఏకకాలంలో జిల్లా వ్యవసాయ అధికారులు ఆకస్మిక సోదాలు జరిపారు. ఎరువులు అధిక ధరలకు అమ్ముతున్నారన్న పిర్యాదు మీద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారిణి పి సత్యవాణి నేతృత్వంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో పట్టణంలోని ఏడు ఎరువుల దుకాణాల్లో నిల్వ ఉన్న 13లక్షల21వేల300 రూపాయలు విలువైన 223.15 మెట్రిక్ టన్నులు యూరియా అమ్మకాల నిలుపుదల చేసి యజమానులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా డిఏవో సత్యవాణి మాట్లాడుతూ.. యూరియాని అధిక ధరలకు అమ్మినట్లయితే సంబంధిత ఎరువుల దుకాణాల లైసెన్స్ లను రద్దు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ సర్సోజి రావు, పొదలకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివ నాయక్, పొదలకూరు మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ పాల్గొన్నారు.

## యాదవ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** నెల్లూరు టౌన్ మినీ బైపాస్ పూలే బొమ్మ దగ్గర ఉన్న కార్యాలయంలో 'యాదవ ఎంప్లాయిస్ సొసైటీ' (ఎస్) 2026 క్యాలండర్‌ను డాక్టర్ పిట్టి మల్లికార్జున యాదవ్, ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ యాదవ్‌లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్.రవీంద్ర మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు యాదవ విద్యార్థులు ఉద్యోగులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం సహకారం దిశగా గత 11 సంవత్సరాలుగా తమ సంఘం పనిచేస్తుందన్నారు. ఎస్ ఫౌండర్, స్టేట్ అధ్యక్షులు దామిన బోయిన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎన్.రవీంద్ర, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎం.మోహన్ రావు, శ్రీనివాసులు జెన్కో ఎస్ఈ వై.పెంచలయ్య డిఈ ఆర్థిక కార్యదర్శి వై.జానకిరామ్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ బి.కోటేశ్వరరావు, గోపాల్, నరేష్, మురళి, శ్రీనివాసులు వెంగళరావు మల్లికార్జున్, చలం, ప్రవీణ్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## ప్రతిష్ఠాత్మకంగా ముస్తాబు కార్యక్రమం : ఆర్డీఓ పావని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ముస్తాబు కార్యక్రమాన్ని అమలుకు నిర్ణయించిందని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ముస్తాబు కార్నర్‌ను, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డివిజన్ ఉపవిద్యా శాఖాధికారి ఎంవి.జానకిరామ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ఆర్డీఓ పావని ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర గురించి ఆమె విద్యార్థులకు వివరించారు. పరిశుభ్రత గురించి ఆమె విద్యార్థులను ప్రశ్నించి వారిద్వారా సమాధానాలను ఆమె రాబట్టారు. విద్యార్థులు తగు జాగ్రత్తలతో ఆరోగ్యంగా ఉండాలన్నారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే ప్రశాంతంగా ఉంటారన్నారు. అందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ కూటమి ప్రభుత్వం విద్యారంగానికి, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థుల



శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, అవసరమైన నిధులు కేటాయిస్తున్నారని సూరా పేర్కొన్నారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులకు తగినంతగా పౌష్టికాహారం అందాన్న లక్ష్యంగా ప్రభుత్వం నాణ్యమైన ఆహారంతో డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనపథకాన్ని పాఠశాలల్లో అమలుచేస్తుందన్నారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఉత్తమ, నాణ్యమైన విద్య అందించేలా అనేక మార్పులు, సంస్కరణలు తెచ్చారని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని, నాణ్యమైన అభ్యాసం గావించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని చంద్రారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ జి.గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.హెచ్.అనంతలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి-2 చలపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసిలి రోడ్డుకు 48లక్షల నిధులు మంజూరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని వాసిలి రోడ్డు నిర్మాణానికి 48లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉత్తర్వులిచ్చారని మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి పేర్కొన్నారు. నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి నుండి వాసిలి గ్రామంలోకి వెళ్ళే రహదారి గుంటలమయమై ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో ఈవిషయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని, ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని చౌదరి పేర్కొన్నారు. ఈ 48లక్షల రూపాయలతో జాతీయరహదారి నుండి గ్రామంలోకి సిమెంటు రోడ్డు నిర్మాణం కానుందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి చౌదరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సుంకర పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణపనులు త్వరగా ప్రారంభించేలా, నాణ్యంగా నిర్మించేలా చూస్తామని పెంచలచౌదరి పేర్కొన్నారు.

## ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం నందు డోర్ డెలివరీ మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్) యం కల్పన తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ద్వారా 84 ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో ఒక కేజీ నుంచి 50 కేజీల వరకు పార్సిల్‌ను డోర్ డెలివరీ చేయనున్నామన్నారు. ఆర్టీసీ నందు తక్కువ ధరతో అతివేగంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తామని ఆమె తెలిపారు. క్రిస్టమస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు గ్రీటింగ్ కార్డులు, బహుమానాలు, తినుబండారాలు పంపేవారు. ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) బి.మల్లికార్జున, సూపెర్వైసర్లు రత్నం, సిహెచ్ మాలకొండయ్య, డి రవిప్రకాష్, సత్యానందం, ఉద్యోగ సంఘ నాయకులు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కేవీ రమణయ్య, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.

### బోధన నైపుణ్యాలను పెంపొందించేందుకు సమావేశాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో-2 శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సముదాయ సమావేశాలను సందర్శించి తగు సూచనలు, సలహాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో రిసోర్సుపర్సన్ పణికుమార్, కాంప్లెక్స్ చైర్మన్ మాధవరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాట్ పీజీలో జాతీయ ర్యాంకు సాధించిన పోకల నేహా



**కావలి, మేజర్‌న్యూస్ :** ఎటువంటి శిక్షణ లేకుండా జాతీయ స్థాయి కామన్ లా పోస్ట్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్ టెస్ట్ (క్లాట్ పీజీ)లో 107వ ర్యాంకు సాధించి తన పుట్టిన ప్రాంతానికి గొప్ప కీర్తిని తీసుకొచ్చిన పోకల నేహా. కావలిలో పొట్టి రాష్ట్రస్థాయిలో జనరల్ కేటగిరిలో రెండో ర్యాంకు మహిళల కేటగిరిలో ఒకటవ ర్యాంకు సాధించిన నేహా, ప్రస్తుతం దామోదర్ సంజీవయ్య నేషనల్ లా కాలేజీలు ఐదో సంవత్సరం బిఎల్ చదువుతున్నారు. తండ్రి పోకల వెంకట వంశీ మోహన్ కావలి పీహెచ్ ఆర్ జవహర్ భారతి కళాశాల కరస్పాండెంట్గా విశ్వదయ సంస్థకు లీగల్ అడ్వైజర్‌గా సేవలందిస్తున్నారు. తల్లి దోవల నాగ వెంకటలక్ష్మి 2002 నుంచి కావలిలో అడ్వకేటుగా 2008 నుంచి సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ ప్రస్తుతం అద్దంకిలో సీనియర్ సివిల్ జడ్జిగా ఉన్నారు నేహా విజయం కావలి యువతకు స్ఫూర్తి అని విశ్లేషకులు తెలిపారు. కష్టపడి చదువుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆమె నిరూపించారు. నేహా మాట్లాడుతూ.. యువతి యువకులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తను పుట్టిన గడ్డకు అపకీర్తి తేకుండా ఉండాలని ప్రతి విద్యార్థిని, విద్యార్థులు కూడా మంచి చదువులు చదివి ఉన్నత స్థితిలో ఎదగాలని వారు తెలిపారు.

### పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి శివకల్పన శనివారం తెలిపారు. మండలంలో 0-5 ఏళ్లలోపు 3,406 చిన్నారులను గుర్తించామన్నారు. 52 పల్స్ పోలియో కేంద్రాలతోపాటు ఒక మొబైల్ టీం, పంచాయతీ బస్టాండ్ సెంటర్లో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రుల తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ఆ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు.

## చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సి పల్ పరిధిలో చిన్నారులందరికీ ఆదివారం నాడు పోలియో చుక్కలు వేయించాలని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తల్లిదండ్రులను కోరారు. ఆదివారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుందని, బిడ్డలకు పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు వాడవాడలా పోలియోకేంద్రాలను ఏర్పాటు చేస్తారని ఆయన పేర్కొన్నారు. 0-5సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. ఆదివారం వేయించలేని బిడ్డలకు సోమ, మంగళవారాల్లో సిబ్బంది ఇళ్లవద్దకే వచ్చి పోలియో చుక్కలు వేస్తారని ఆయన పేర్కొన్నారు. చిన్నారులకు పోలియో సోకకుండా అందరూ శ్రద్ధతో పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఏమాత్రం తాత్సారం చేసినా పోలియో బారిన పడతారని, అంగవైకల్యం వారి జీవితాల్లో శాపంగా పరిణమిస్తుందని తుమ్మల పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆదివారం తమ సమీపంలో ఏర్పాటు చేసే పోలియోకేంద్రాలకు తమ చిన్నారులను తీసుకెళ్ళి పోలియో డ్రాప్స్ వేయించాలని చంద్రారెడ్డి కోరారు. పోలియో మహమ్మారిని సమూలంగా పారదోలేందుకు ప్రభుత్వం జాతీయస్థాయిలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బంది కూడా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని 0-5సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రారెడ్డి కోరారు.

## పూరిల్లు దగ్ధం.. సామాగ్రి పూర్తిగా ధ్వంసం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రెక్కాడి తేగానీ డొక్కాడని పేద ప్రజలకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే కోలుకోవడం ఎంతో కష్టంగా ఉంటుంది అలాంటి సంఘటన నల్లగుండ్ల గ్రామంలో ఎస్టీ కాలనీ నందు జరిగినది శనివారం ఉదయం షార్ట్ సర్క్యూట్ వల్ల సంబూరు అంజయ్యకు చెందినపూరి గుడిసె దగ్ధం దాంతో ఇంటి అవసరాల నిమిత్తం దాచుకున్న 20వేల రూపాయలు నగదు, ఇంటి సామాగ్రి వస్తువులు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్ననల్లగొండ గ్రామ సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల వారి బాధలను గమనించి 10వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే టీడీపీ నాయకులు దగ్ధమైన ఇంటిని పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం చేయిస్తామని తెలిపారు.

## చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ఆదివారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తామని మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, తమ పరిధిలోఉన్న మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, సిబ్బందిని నియమించామని, పర్యవేక్షకులను కూడా నియమించామన్నారు. 0-5సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాల్సి ఉందని, చిన్నారుల తల్లిదండ్రులు శ్రద్ధతో తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. మండలంలో పోలియో చుక్కలు వేయించుకోవాల్సిన చిన్నారులు 1719మంది ఉన్నారని ఆమె తెలిపారు. ఆదివారం పోలియో కేంద్రాలద్వారా, ఆరోజు వేయించుకోని వారికి సోమ, మంగళవారాల్లో ఇళ్లవద్దకే సిబ్బంది వచ్చి పోలియో చుక్కలు వేస్తారని ఆమె తెలిపారు.

